## మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు షాక్

### హిట్ అండ్ రన్ కేసు ఓపెన్‌చేసిన పోలీసులు

హైదరాబాద్,మార్చి18: బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కు బిగ్ షాక్ తగిలింది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో హిట్ అండ్ రన్ కేసు ను పోలీసులు రీ ఓపెన్ చేశారు. మార్చి 17- 2022లో రోడ్ నెంబర్ 45లో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రోడ్డు దాటుతున్న 2 ఏళ్ల బాలుడుపై కారు దూసుకెళ్లింది. బాలుడిని ఢీ కొట్టిన కారు మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు చెందినదిగా అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. మీర్జా ఇన్‌ఫ్రా పేరుతో కారు రిజిస్ట్రేషన్ అయినట్లు పోలీసులు గుర్తించారు. కానీ షకీల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రోడ్డుపై బెలూన్స్ అమ్ముకొనే కుటుంబం రోడ్డు దాడుతుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రెండేళ్ల చిన్నారి మృతి చెందగా, మరో ఇద్దరికి

మిగతా 2లో..

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 19-03-2024 | పేజీల్-12

# ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌తో పరువుతీసారు



### తెలంగాణను దోచుకున్న కేసీఆర్ కుటుంబం

### హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్‌రెడ్డి

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టబోమన్న లక్ష్మణ్




**జగిత్యాల,మార్చి18:** తెలంగాణలో అత్యధిక స్థానాలకు కైవసం చేసుకునేందుకు బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకువెళ్తోంది. దీనిలో భాగంగా జగిత్యాల వేదికగా బీజేపీ విజయసంకల్ప సభను నిర్వహించింది. జగిత్యాల విజయసంకల్ప సభలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణను దోచుకున్నది చాలదన్నట్లు మద్యం కుంభకోణంతో తెలంగాణ పరువు తీశారని ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజం తలదించుకునేలా..కేసీఆర్ కుటుంబం వ్యవహరించిందంటూ మండిపడ్డారు. పదేళ్ల కెసిఆర్

మిగతా 2లో..

## నల్లగొండలో కరోనా కలకలం

నల్లగొండ,మార్చి18: జిల్లాలో మరోమారు కరోనా కలకలం రేపింది. ఇప్పటి వరకు 14 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గాంధీ ఆసుపత్రిలో వీరికి చికిత్స కొనసాగుతోంది. కాగా.. మరో ఏడుగురి రిపోర్టులు పెండింగ్‌లో ఉన్నాయి. నెగటివ్ వచ్చిన వారిని అధికారులు క్వారెంటైన్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో 52 మందికి జియో ట్యాగింగ్ ఇచ్చారు. పాజిటివ్ వచ్చిన ఏరియాల్లో ఫెన్సింగ్‌లతో రాకపోకలను అధికారులు నిషేధించారు.



# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

### నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం

### అకాల వర్షాలతో అన్నదాతల ఆందోళన

### వర్షాలతో మిర్చి రైతుల్లో గుబులు

**హైదరాబాద్,మార్చి18:**

హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా కూల్ అయ్యింది. ఆకాశం మేఘావృతమైనది.. పలు ప్రాంతాల్లో వర్షం వాన పడుతుంది. నిన్నటి ( ఆదివారం) వరకు ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి కాగా, తాజాగా హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం పడటంతో.. ప్రజలు రిలాక్స్ అవుతున్నారు. కొండపూర్, మియాపూర్, చందానగర్, ఆర్సీపూరం, బీరంగూడ పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఇక, హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో ఇవాళ పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండలు దంచి కొట్టాయి.. ఇక, సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు వచ్చాయి. నాంపల్లి, లక్డికాపూల్, ఖైరతాబాద్, మొజంజాహి మార్కెట్, కొండపూర్, చందానగర్, మియాపూర్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. అన్నదాతలను ప్రకృతి పగబట్టింది. వాతావరణంలో ఏర్పడిన మార్పులు రైతులను కలవరపెడుతున్నాయి. చేతికందిన పంట వర్షార్పణం అయిపోతుండటంతో రైతులు దిగులుతో తలలు పట్టుకుంటున్నారు. మిర్చి పంటను

మిగతా 2లో..



## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టడం మీతరం కాదు

### బిఆర్ఎస్ గతంలో ఏంచేసిందో చూసుకోవాలి

### బిజెపి, బిఆర్ఎస్‌లపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యే




హైదరాబాద్,మార్చి18: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టడం ప్రధానమంత్రి నరేంద్రమోదీ తరం కాదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని మోదీ జగిత్యాల సభలో పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని మాట్లాడడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వాలను కూలగొట్టడమే లక్ష్యంగా బీజేపీ పనిగట్టుకుందని మండిపడ్డారు. పార్టీలో చేరడానికి ప్రతిపక్ష

మిగతా 2లో..

## మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు షాక్

మొదటిపేజీ తరువాయి..

గాయాలయ్యాయి. కారుపై ఎమ్మెల్యే షకీల్ పేరుతో స్టిక్కర్ ఉన్నట్లు గుర్తించారు. అది తన కారు కాదని.. స్టిక్కర్‌ను తన స్నేహితుడికి ఇచ్చినట్లు అప్పట్లో మాజీ ఎమ్మెల్యే షకీల్ చెప్పారు. ఆ కారు ప్రమాదంలో డ్రైవ్ చేసిన వ్యక్తిని కాకుండా మరొకరిపై జూబ్లీహిల్స్ పోలీసులు ఛార్జ్ షీట్ వేశారు. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులు ఇప్పుడు మరో సారి కేసును రీ ఓపెన్ చేశారు. దీంతో ఏం జరగబోతుందనేది ఉత్కంఠగా మారింది.



## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టడం మీతరం కాదు

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యేలు ఎవరు ముందుకు వచ్చినా పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరితే గులాబీ నేతలు గగ్గోలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు గులాబీ పార్టీ నేతల తీరు ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చిన చరిత్ర కేసీఆర్ పార్టీదని చెప్పారు. తమ ప్రభుత్వాన్ని కూల్చుతామని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కలలు కంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఐదేళ్లు ఎలా కొనసాగించాలో తమకు తెలుసునని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తారని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. అయితే బీఆర్ఎస్ నేతల పై కాంగ్రెస్ పార్టీకి చెందిన పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. పదేళ్ల పాటు విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆర్ కాదా..? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, టీడీపీ, బీఎస్పీ చివరకు సీపీఐ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకోలేదా..? అని మండిపడ్డారు. తెలంగాణ పునర్ నిర్మాణం పేరుతో శాసనసభ్యులను చేర్చుకున్నది మీరు కాదా..? పదేళ్లలో ఇతర పార్టీల నుంచి మొత్తం 39 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకుందని ఎమ్మెల్యే తెలిపారు. 2014లో 23 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకుందని.. ఇందులో టీడీపీ నుంచి 12 మంది, కాంగ్రెస్ నుంచి ఐదుగురు, వైసీపీ నుంచి ముగ్గురు, బీఎస్పీ నుంచి ఇద్దరు, సీపీఐ నుంచి ఒకరిని చేర్చుకున్నారని ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి తెలిపారు. 2018లో 16 మందిని చేర్చుకోలేదా..? అని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్ రావు ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టూ తిరిగి ప్రలోభపెట్టింది మరిచిపోయారా అని అన్నారు. టీడీపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే తలసానితో రాజీనామా చేయించకుండా మంత్రి వర్గంలోకి తీసుకోలేదా..? అని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో గెలిచిన సబితా ఇంద్రారెడ్డిని మీ మంత్రివర్గంలోకి తీసుకోలేదా.. అప్పటి స్పీకర్లు మధుసూదనాచారి, పోచారం శ్రీనివాస్ రెడ్డి అనర్హత పిటిషన్ల పైన చర్యలు తీసుకున్నారా..?అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కూల్చడానికి బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు చేశాయని ఆరోపించారు. ప్రమాణ-స్వీకారానికి ముంది కడియం శ్రీహరి ప్రభుత్వం కూలిపోతుందన్నారు.. త్వరలో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతాడని కేటీఆర్ అనలేదా అని ప్రశ్నించారు.

## నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం

### హాజరుకానున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి18:**

నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. ఈ సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఆదివారం రాహుల్ న్యాయ్ యాత్ర ముగింపు సభలో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. అటు నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సీడబ్ల్యూసీ, సీఈసీ మీటింగ్ లో పాల్గొననున్నారు. కాగా.. ఈ సమావేశంలో లోక్ సభ అభ్యర్థుల ఎంపిక.. తదుపరి అంశాలపై చర్చించనుంది. ఇప్పటికే తెలంగాణ నుంచి తొలి జాబితాలో కాంగ్రెస్ నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన 13 మంది అభ్యర్థుల ఎంపికపై చర్చించనుంది. అయితే.. రేపటి సీఈసీ సమావేశంలో అభ్యర్థులను ఫైనల్ చేయనున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను ఆమోదించనున్నారు. అలాగే.. ఎన్నికల ప్రచారం, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ హైకమాండ్ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు.



## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

మొదటిపేజీ తరువాయి..

కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అసలే ఈ ఏడాది మిర్చికి సరైన ధర లేక తలలు పట్టుకుంటున్న రైతులకు ఇప్పుడు వాతావరణ ప్రతికూల పరిస్థితులు తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాయి. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. చేతికి అందిన వరి, మిర్చి పంటను కాపాడుకోవడం కోసం పడరానిపాట్లు పడుతున్నారు రైతన్నలు. కలాల్లో అరబోసిన మిర్చి పంటను పాలిథిన్ కవర్లతో కప్పి వర్షంలో తడవకుండా కాపాడు కుంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి వాతావరణంలో మార్పులు సంభవించాయి. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచిస్తున్న నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చేతికి అందిన పంట పూర్తిగా వర్షాలపాలైపోతుందని దిగులుతో తలలు పట్టుకుంటున్నారు. మరోవైపు తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఆదివారం ఉదయం నుంచి మబ్బులు కమ్ముకున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వానలు కురిశాయి. మరో నాలుగు రోజులు రాష్ట్రంలో వడగండ్ల వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇప్పటికే నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగండ్ల వర్షాలతో పాటు, ఉరుములు, మెరుపులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. వర్షాల హెచ్చరికల నేపథ్యంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావారణశాఖ. మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, జోగులాంబ గద్వాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బుధ, గురు, శుక్రవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆదివారం ఆదిలాబాద్, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వడగండ్ల వర్షం కురిసినట్లు తెలిపింది. అత్యధికంగా సంగారెడ్డి జిల్లా నాగలగిద్దలో 3.4 సెంటీమీటర్ల వర్షం కురవగా.. కంగ్టిలో 2.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వడగండ్ల వానలతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కాస్త తగ్గాయి. నిజామాబాద్ జిల్లాలో కురిసిన వడగండ్ల వానకు పంటలు దెబ్బతిన్నాయి. మక్క, వరి, మామిడి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా వరి, మక్క, జొన్న, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. 16,450 ఎకరాల్లో వరి, 3,621 ఎకరాల్లో మక్క, 163 ఎకరాల్లో మామిడి, 600 ఎకరాల్లో జొన్న, 50 ఎకరాలలో కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. దేశవ్యాప్తంగా నాలుగురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన భారత వాతావరణ శాఖ రైతులకు పలు సూచనలు చేసింది. మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్ గఢ్, ఒడిశా, ఝార ండ్ రాష్ట్రాల్లోని రైతులు పండ్లు, కూరగాయల పంటలను రక్షించుకునేలా నెట్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించింది.

## ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌తో పరువుతీసారు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందని.. కేసీఆర్ కుటుంబం భారీగా అవినీతికి పాల్పడిందని తెలిపారు. తెలంగాణను దోచుకున్నది చాలక.. ఢిల్లీ వెళ్లి లిక్కర్ స్కామ్ చేశారంటూ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి.. మాట తప్పిందని మండిపడ్డారు. ఒకటో, రెండో గ్యారంటీలు అమలు చేసి.. మొత్తం చేశామని అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్‌కే చెల్లిందని ఆరోపించారు. గ్యారంటీల కాంగ్రెస్ మోసం చేసిందంటూ విమర్శించారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకుసాగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు నుంచి.. రామమందిరం నిర్మాణం వరకు ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు కాబోతుందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జగిత్యాలలో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజయసంకల్ప సభలో ఆయన మాట్లాడారు. వంద రోజుల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రేవంత్ కేసీఆర్‌ను మరిపిస్తున్నారని ఎ÷-దదెవా చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. వంద రోజులు గొప్ప పాలన అందిచా.. పీసీసీ చీఫ్‌గా తన సత్తా చూపిస్తానంటున్నారని.. ఇదే మాటకు రేవంత్ కట్టుబడి ఉండాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ చెబుతోందని.. ఈ సవాల్‌కు రేవంత్ కట్టుబడాలని లక్ష్మణ్ కోరారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకుని రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత తీసుకోవాలన్నారు. దేశంలో కాంగ్రెస్ లేదని, రానున్న రోజుల్లో తెలంగాణలోనూ ఆ పార్టీ కనిపించదని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందన్న రేవంత్ ఆరోపణలు అవాస్తవమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాము పడగొట్టబోమని, పడిపోతే కాపడబోమని చెప్పారు. తాము గేట్లు తెరిచామంటున్నారని.. జాగ్రత్తగా చూసుకోవాలని.. మీ ఎమ్మెల్యేలు పారిపోయేలా ఉన్నారు కాపాడుకోవాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని, డబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతుందన్నారు.



# విద్యార్థులకు క్విజ్ పోటీలు



**పరిగి, మార్చి 18 : (ప్రజా జ్యోతి)** పరిగి మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ చిట్యాల కాంప్లెక్స్ లో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పరిగి మండలం నుండి ఏడు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు జనరల్ నాలెడ్జి పెంపోందించడానికి క్విజ్ పోటీలు చాలా ఉపయోగపడుతాయని, దీనిలో ప్రతీ విద్యార్థి ఉత్సహంగా పాల్గొంటారని ఉపాధ్యాయులు అన్నారు. ఈ పోటీలు నిర్వహించిన శిక్షణ ఫౌండేషన్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ పోటిలలో ఎంపిపియస్ రాపోల్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. అనంతరం విద్యార్థులకు అందరికి శిక్షణ ఫౌండేషన్ వారిచే సర్టిఫికేట్ అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం తో పాటు శిక్షణ ఫౌండేషన్ జిల్లా మేనేజర్ నాగరాజు, మెంటర్స్ రమేష్ మల్లేశమ్, ప్రవీణ్, శమంతా కాంప్లెక్స్ సిఆర్పి పాల్గొన్నారు.

### బషీరాబాద్ మండలంలో పదవతరగతి

## పరీక్షలో మొదటి రోజు 7మంది విద్యార్థులు ఆబ్సెంట్

**బషీరాబాద్ మార్చి 18 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కేంద్రంలో టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ మూడు సెంటర్ల నిర్వహించడం జరిగింది, ఇట్టి సెంటర్లలో 508మంది విద్యార్థులు పరీక్షకు హాజరవలసి ఉండగా ఏడుగురు విద్యార్థులు ఆబ్సెంట్ అవడం జరిగింది జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ 02. విద్యార్థులు అబ్సెంట్, మోడల్ స్కూల్ 05మంది విద్యార్థులు అబ్సెంట్ అయిన్నారు మొత్తం ఏడుగురు విద్యార్థిలు తెలుగు పరీక్ష కు హాజరు కాలేకపోయారు అని మండల విద్యాఅధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన

## మాజీ ఎమ్మెల్యే యం, నారాయణ రావు మహారాజ్



**బషీరాబాద్ మార్చ్ 18 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం నావంద్గీ గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ హనుమంతు తండ్రి మేకల మొగలప్ప అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన వార్త గ్రామ పెద్దలు వీరన్న , కొండ రెడ్డి, నరేష్ ద్వారా తెలుసుకున్న తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహరాజ్ అంతక్రియలకు 5వేల ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పవన్ ఠాకూర్ అందించారు, ఇట్టి కార్యక్రమంలో రమేష్ శేఖర్, రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ హెూంమంత్రి దేవేందర్ గౌడ్‌కు జన్మదిన

## శుభాకాంక్షలు తెలిపిన పరిగి మాజీ జడ్పీటిసి సభ్యులు చంద్రయ్య

**పరిగి, మార్చి 18 : (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు టి. దేవేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా పరిగి మాజీ జడ్పీటిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.చంద్రయ్య సోమవారం హైదారాబాద్ లోని దేవేందర్ గౌడ్ నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



### గ్రామపంచాయతీల రికార్డులను

## పరిశీలించిన మండల తాహసిల్దార్ స్పెషల్ ఆఫీసర్ షాజిదా బేగం



**ధారూర్ మార్చి 18 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీలలో ఉన్న రికార్డులను గ్రామాలలో నర్సరీలను క్రిమిటోరియాలను డంపింగ్ యార్డులను పల్లె ప్రకృతి వనాలను మండల తహసిల్దార్ వివిధ గ్రామాల స్పెషల్ ఆఫీసర్ షాజిదా బేగం పరిశీలించారు,మండల పరిధిలోని కుక్కిందా,హౌస్ పల్లి కొండాపూర్ కలాన్,ధర్మాపూర్ గ్రామాలలో సోమవారం నాడు పర్యటించి గ్రామాలలో ఉన్న నర్సరీలను క్రిమిటోరియాలను డంపింగ్ యార్డులను పల్లె ప్రకృతి వనాలను పరిశీలించి నర్సరీలో ఉన్న మొక్కల వివరాలను గ్రామపంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.డంపింగ్ యార్డులలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలని పల్లె ప్రకృతి వనాలలో ఉన్న మొక్కలను కాపాడుకోవాలని సూచించారు.అనంతరం హౌస్ పల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్నపిల్లల భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు కిషన్, తిరుపతి, ప్రసన్న, ప్రతిభ, పాల్గొన్నారు.

### ఏళ్లకొండలో శ్రీ పార్వతీ పరమేశ్వరి కళ్యాణ

## మహెూత్సవంలో పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్



**నవాబుపేట్ మార్చి 18 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహెూత్సవంలో ముఖ్య అతిథిగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేనా భీమ్ భారత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకయ్య ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్,వెంకట్ రెడ్డి , చేవెళ్ళ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,నర్సింహ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి మరియు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి మొదటి పరీక్ష

**ధారూర్ మార్చి 18 (ప్రజా జ్యోతి)** పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు అరగంట ముందుగానే చేరుకున్నారు.313 మంది విద్యార్థులకు 311 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాధికారి బాబు సింగ్ తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

## రైతు వేదికలో వ్యవసాయ అధికారి కార్యాలయం







**నవాబుపేట్ మార్చి 18 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని రైతు వేదిక నవాబుపేట క్లస్టర్ లో గత కొన్ని నెలలుగా వ్యవసాయ అధికారి కార్యాలయం విధి విధానాలు కొనసాగుతున్నాయని మండల కేంద్రంలోని రైతులు తెలిపారు. ప్రత్యేకమైన బిల్డింగ్ ఉండాలి కానీ కొంతకాలంగా ఈ రైతు వేదికను మండల వ్యవసాయ అధికారి కార్యాలయముగా మార్చడం జరిగిందన్నారు. రైతు వేదిక అనేది రైతులకు సంబంధించిన సమావేశాలు నిర్వహించుకోవడం అదేవిధంగా ఆ క్లస్టర్ కు సంబంధించిన విషయాలను పరిగణించడం కోసం రైతు వేదికను నవాబుపేట్ మండల కేంద్రంలో ఐదు రైతు వేదిక క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా నవాబుపేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక నవాబుపేట్ క్లస్టర్ లో ఈ వ్యవసాయ అధికారి కార్యాలయం కొనసాగించడం అనేది మరి ఎంతవరకు సరియైనదో వారికే తెలియాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయం పాత బిల్డింగ్ ఉండగా మరి ఈ రైతు వేదికలో వారి కార్యాలయాన్ని కొనసాగించడం అనేది ఎంతవరకు సమంజసం అని తెలిపారు. రైతు వేదిక అనేది రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలి కానీ అధికారి కార్యాలయముగా మారటంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పాత బిల్డింగ్ ఉన్న దానిని ఎందుకు మరి తాళం వేశారు తెలియడం లేదు, కాబట్టి ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి రైతు వేదికలో కాకుండా వ్యవసాయ అధికారికి ప్రత్యేకమైన బిల్డింగ్ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎంకేపల్లి గ్రామ శివారులో యువకుడి హత్య

**పరిగి, మార్చి 18 : (ప్రజా జ్యోతి)** పూడూరు మండలం చెన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి ఎంకేపల్లి గ్రామ శివారులో గల జిందా తిలిస్మాత్ ఫార్మా ల్యాండ్ గేట్ దగ్గర మన్నెగూడ కు చెందిన హరిజన సంజయ్ (35)ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. మృతుడు హరిజన సంజయ్ తల్లి హరిజన పద్మమ్మ కథనం ప్రకారం ఆదివారం సాయంత్రం గోపాల్ అనే వ్యక్తి తన కుమారుడిని కారులో తీసుకెళ్లాడని అతనిపై హరిజన్ పద్మమ్మ అనుమానం వ్యక్తం చేసింది. హరిజన సంజయ్ కు 14 సంవత్సరాల క్రితం దోమ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అనితతో వివాహం జరిగిందని తెలిపింది. సంఘటన స్థలంలో పోలీసులు వివరాలు సేకరించి మృతుడు సంజయ్ ను బలమైన ఆయుధంతో తల వెనక భాగంలో కొట్టగా తలకు తీవ్ర గాయం అయి ఎక్కడికి అక్కడే చనిపోయాడు అని తెలిపారు. డాగ్ స్పాట్ బృందాలు అలాగే క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరిగి డిఎస్పీ ఆధ్వర్యంలో ఈ కేసును పరిగి సిఐ శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారని చెన్గోముల్ ఎస్ఐ యస్. మధుసూదన్ రెడ్డి తెలిపారు.



# పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



పరిగి, మార్చి 18 : (ప్రజా జ్యోతి) పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. పరిగి మండలము నుండి పదవ తరగతి పరీక్ష మొత్తం 9 పరీక్ష కేంద్రాలలో 1492 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1487 విద్యార్థులు పరీక్ష రాశారని మండల విద్యాధికారి హరిశ్చంద్ర ఒ ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర సరిహద్దులో గట్టి బందోబస్తు

– పరిశీలించిన రూరల్ సీఐ అశోక్




తాండూర్ మార్చ్ 18 ప్రజా జ్యోతి :- ప్రస్తుతం దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరగనుండడంతో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు రూరల్ సీఐ అశోక్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా కొత్లాపూర్ చెక్ పోస్ట్ ను కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉ ఒడడంతో జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆదేశాల మే- రకు తాండూరు మండలం కొత్లాపూర్, బషీరాబాద్ మండలం మైల్వార్, నావన్గి వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నియమా నిబంధనలను తప్పకుండా అమలు చేయాలనే ఉన్నత అధికారుల ఆదేశాలతో 24 గంటల పాటు నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పక్క రాష్ట్రం నుండి మద్యం డబ్బు గానీ తరలించినఅట్టి వ్యక్తులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇద్దరూ వ్యక్తులు అరెస్ట్ రిమండ్‌కు తరలింపు

– వివరాలు వెల్లడించిన ఎస్సై విట్టల్ రెడ్డి



తాండూర్ మార్చి 18 ప్రజా జ్యోతి :- తాండూర్ మండలం సిరిగిరి పేట గ్రామానికి చెందిన గారంపల్లి పరుశురాం అనే యువకుడు మృతి చెందిన ఘటనలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. ఈ నెల 17న ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందిన ఘటనలో మృతుడి స్వయానా అన్న పాండు, వదిన నాగమ్మల ప్రమేయం ఉందనే కోణంలో విచారణ చేపట్టిన పోలీసులు పరుశురాం చావుకు కారణమైన పాండు, అయన భార్య నాగమ్మలను అదుపులోకి తీసుకున్న పోలీసులు తాండూర్ మున్సిఫ్ కోర్టులో హాజరు పరిచగా కోర్టు ఆదేశానుసారం నిందితుడు పాండును పరిగి జైలుకు తరలించగా మరో నేరస్తు రాస్తురాలైన మృతుడి వదిన నాగమ్మను చంచల్ గూడ జైలుకు తరలించినట్లు ఎస్సై విట్టల్ రెడ్డి పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఈ సర్ పెట్రోల్ బంక్ యాజమాన్యం

కోడంగల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్: కొడంగల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆర్ గుర్నాథ్ రెడ్డి కీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన శుభ సందర్భంలో ఈ సర్ పెట్రోల్ బంక్ యాజమాన్యం పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గుర్నాథ్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పెట్రోల్ బంక్ యజమాని మధుసూని మేనేజర్ శ్రీనివాసులు పాల్గొన్నారు .



# అభివృద్ధికి మారుపేరు బిజెపి

– దేశ రాజకీయాలను మార్చే సత్తా బీజేపీకే ఉంది

– ఎంపీ స్థానాలలో బిజెపి సత్తా చూపిస్తాం – ఎంపీపీ బాలేశ్వర గుప్తా





యాలాల్ మార్చి 18 ప్రజా జ్యోతి బీఆర్ఎస్ పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి విజయానికి మండల వ్యాప్తంగా కటోర కృషిచేసిన యాలాల ఎంపీపీ బాలేశ్వర గుప్తా బీఆర్ఎస్ పార్టీ వీధి విధానాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చక బిజెపి కండువా కప్పుకున్నారు. అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తూ, సామాన్యులను సైతం అందరిమెక్కించే సత్తా ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని యాలాల ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. సోమవారం కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చేతుల మీదుగా బిజెపి కండువా కప్పుకున్నారు. అనంతరం ఎంపీపీ బాలేశ్వర గుప్తా మాట్లాడుతూ.... తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి తన సత్తా చాటుపోతుందన్నారు. బిజెపి చేస్తున్న అభివృద్ధి తనను అమితంగా ఆకర్షించిందన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ దేశ రూపులేఖలను మార్చారన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. గత ఎన్నికల్లో బిజెపి ఎక్కువ స్థానాల్లో స్వల్ప ఓట్లతో ఓడిపోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బిజెపి పైన ప్రజలకు ఉన్న అభిమానానికి గత ఎన్నికలే నిదర్శనం అన్నారు.

# రాష్ట్ర సరిహద్దులో గట్టి బందోబస్తు

– పరిశీలించిన కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి



కొడంగల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరగనుండడంతో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా కస్తూరుపల్లి చెక్ పోస్ట్ ను కోడంగల్ ఎస్సై భరత్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్ మండలం రావులపల్లి వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నియమా నిబంధనలను తప్పకుండా అమలు చేయాలనే ఉన్నత అధికారుల ఆదేశాలతో 24 గంటల పాటు నిరంతరం పోలీసుల నిఘా ఉ ఒటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పక్క రాష్ట్రం నుండి మద్యం, డబ్బు గానీ తరలించినఅట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## రాష్ట్ర ఎస్సీ చైర్మన్‌గా నియమితులైన నాగరి ప్రీతంకుకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



బాలానగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ చైర్మన్ గా నియమితులైన నాగరిగ ప్రీతంని సోమవారం మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు, మాజీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు నాలోల రాజేందర్, కూకట్ పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీటకోరు కృష్ణ, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజనంద్ శేఖర్, సీనియర్ నాయకులు వెంకటేష్ తదితరుల పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు పశువులకు టీకాలు

నవాబ్ పేట్ మార్చి 18 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని పూలపల్లి గ్రామానికి మంగళవారం ఉదయం 8:30 గంటలకు వెటర్నరీ పశువుల డాక్టర్ టీకాలు వేయడానికి రావడం జరుగుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేరాలు నియంత్రించాలంటే సీసీ కెమెరాలు ఎంతో అవసరం

– బీఆర్ఎస్ యువ నేత ముద్దం మల్లికార్జున్ యాదవ్



బాలానగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి) : నేరాలను నియంత్రించాలంటే సీసీ కెమెరాలు ప్రాముఖ్యత ఎంతో ఉంటుందని బిఆర్ఎస్ యువనేత ముద్దం మల్లికార్జున యాదవ్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ సొంత నిధులు మూడు లక్షలతో సీసీ కెమెరాలను ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని వెస్లీ టీచర్స్ కాలనీ వాసులకు సీసీ కెమెరాలను అంకితం చేశారు. ఈ సందర్భంగా నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, కాలనీ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు ఎల్లన్న, రమేష్, నారాయణరావు, సాయన్న, చారి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం హర్షణీయం

– కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి) : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో అనేక మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఉన్నారని, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారి భవిష్యత్తు కోసం విద్యార్థులు విదేశాలలో చదువుకోడానికి రూ. 20 లక్షల విదేశీ విద్యా పథకం ప్రవేశ పెట్టాలని, అదే విధంగా ఆర్థిక సహాయంతో పాటు కార్పొరేషన్ కు రూ. 500ల కోట్ల నిధులు మంజూరు చేసి ఆయా కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా అనేక సంవత్సరాలుగా రాజకీయాలక తీతంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు జేఏసీగా ఏర్పడి కృషి చేసిన జేఏసీ నాయకులకే కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు.

## కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు



కూకట్ పల్లి,మార్చి 18 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజక వర్గం బోయిన్ పల్లి డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, కూకట్ పల్లి డివిజన్ కి చెందిన మేకల మహేష్ వారి మిత్ర బృందం, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్ సమక్షంలో గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, తూము వేణు, దండుగుల యాదగిరి, మేకల రమేష్, కృష్ణ రాజ్ పుత్, మహేష్ యాదవ్, గోవింద్ గౌడ్, అనిల్, గుండమళ్ళ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి ఎల్కిచర్ల బీఆర్ఎస్ ఎంపీటీసీ రావుల మంగమ్మ

– కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్



కొత్తూరు మార్చి 18 (ప్రజా జ్యోతి) చౌదరిగూడ మండలం పెద్ద ఎల్కిచర్ల బీఆర్ఎస్ ఎంపీటీసీ రావుల మంగమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రావుల మంగమ్మకు షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రావుల మంగమ్మ మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు, ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, ఎస్సీ సెల్ రవి, మాజీ సర్పంచ్ గోపాల్, పీర్జాపురం నరసింహులు, రామ్ రెడ్డి, నంద తదితరులు ఉన్నారు.

## నేడు ఆర్ఎన్సీ హాస్పిటల్లో ఉచిత డయాబెటిక్ శిబిరం

హైదరాబాద్, మార్చి 18 (ప్రజా జ్యోతి) : సామాజిక ఆరోగ్య సాధికారతే లక్ష్యంగా ప్రతి నెల 3, 19 తేదీలలో ఉ. 8 నుండి మ. 1 వరకు ఉచిత డయాబెటిక్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆర్ఎన్సీ హాస్పిటల్ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా మార్చి 19న షుగర్ టెస్ట్, కన్సల్టేషన్, బీపీ చెకప్ సహా ఉచిత చెకప్లను అందిస్తోంది. ఆర్ఎన్సీ హాస్పిటల్, ప్లాట్-6, మాణిక్య నగర్, చింతల్ బస్ స్టాప్ దగ్గర, చింతల్, కుత్బుల్లాపూర్ వద్ద ముందస్తు అపాయింట్మెంట్ అవసరం లేకుండా, రోగులు ఉచిత పరీక్షలు చేయించుకోవచ్చు. కన్సల్టెంట్లు సంప్రదింపుల కోసం శిబిరం వద్ద కన్సల్టెంట్ జనరల్ ఫ్యామిలీ ఫిజిషియన్లు డాక్టర్ నవనీత(ఎంబీబీఎస్, డీఎన్ బీ), డాక్టర్ సుధీర్ దావాలా(ఎంబీబీఎస్, డీఎన్ బీ, ఎంఆర్ సీజీపీ(ఇంటర్నేషనల్) అందుబాటులో ఉంటారని తెలిపారు. రమేష్ న్యూరో కేర్ హాస్పిటల్ అనేది ప్రాణధార హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ 2021లో స్థాపించబడిందన్నారు. అగ్రగామి విధానాల ద్వారా హెల్త్ కేర్ ను అభివృద్ధి చేయడంలో తిరుగులేని నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు. క్లినికల్ ఫలితాలను మెరుగు పరచడంపై దృష్టి పెడుతోందన్నారు. ఈ ఆసుపత్రి వంద కంటే ఎక్కువ పడకల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. న్యూరాలజీ, పల్మనాలజీ, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, స్పోర్ట్స్ మెడిసిన్, న్యూరో సర్జరీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, మెడికల్ అండ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఈఎన్ టీ, మెడికల్ అండ్ సర్జికల్ ఆంకాలజీ, డెర్మటాలజీ, పీడియాట్రిక్స్, సైకియాట్రీ విభాగాలు, ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ వంటి అనేక రంగాలలో విస్తృతమైన వైద్య సేవలను అందిస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్ గూటికి కొత్తూరు కౌన్సిలర్లు

– కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకున్న ఎమ్మెల్యే శంకర్



నందిగామ, మార్చి 18(ప్రజాజ్యోతి): కొత్తూరు మున్సిపల్ 11వ వార్డ్ కౌన్సిలర్ యాదయ్య ప్రసన్నలత, 7 ఏడవ వార్డు కౌన్సిలర్ జయమ్మ జనార్దన్ చారి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ గౌడ్, సుదర్శన్ గౌడ్, వీరముని దేవేందర్, కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, తదితరులు ఉన్నారు.

## కిష్టాపూర్ కెనాల్‌కు నీటిని విడుదల చేయాలి

– వివిధ గ్రామాల రైతుల విజ్ఞప్తి



రాయపోల్ మార్చి 18 (ప్రజాజ్యోతి): కెనాల్ ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేయాలని వివిధ గ్రామాల రైతులు అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం వీరానగర్ గ్రామ శివారులో రామాయంపేట కెనాల్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామాయంపేట కెనాల్ నుండి కిష్టాపూర్ కెనాల్ కు నీటిని విడుదల చేయడానికి సులువుగా ఉండేందుకు కిష్టాపూర్ కెనాల్ ను దాదాపు మూడు కిలోమీటర్ల మేర పూడిక తీయమని అధికారులు చెప్పడంతో సుమారు 6 గ్రామాల రైతులు రూ. 6 లక్షల వరకు ఖర్చు చేసి మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. తీరా మరమ్మతులు పూర్తయిన తర్వాత అధికారులు నీటిని విడుదల చేయడం లేదని వాపోయారు. నీటిని విడుదల చేయకపోవడం వల్ల కిష్టాపూర్, గుండ్రెడ్డిపల్లి, మల్యాపూర్, కోనాయిపల్లి పి.బి, వీరారెడ్డిపల్లి, వడ్డేపల్లి, దొడ్డపల్లి గ్రామాల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. సుమారు వేల ఎకరాలు పంట పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఎమ్మెల్యేకు, అధికార పార్టీ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డికి విన్నవించిన ఎలాంటి ఫలితం లేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి కిష్టాపూర్ కెనాల్ కు నీటిని విడుదల చేయాలని వేడుకున్నారు. లేనిపక్షంలో రైతులందరూ ఏకమై ధర్నాతోపాటు రాస్తారోకో నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ సోమవారం జిల్లాలోని ములుగు, నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ములుగు, నారాయణరావుపేట ప్రాథమిక కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను, పరిశీలించి, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సమయపాలన పాటించాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో 100% పూర్తయ్యేటట్లు ప్రణాళికలు రూపొందించుకొని నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కార్య కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ,ఆరోగ్య కార్యక్రమాల పైన ముఖ్యంగా గర్భిణి స్త్రీల నమోదు,%ఖఱూ% టాబ్లెట్ల వినియోగం, బాలింతల గృహ సందర్శన, పోషకాహారం, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు . డిఎంహెచ్ఓ తో పాటు డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ శ్రీనివాస్ ఉన్నారు .

## ప్రశాంతంగా సాగుతున్న పదో తరగతి పరీక్షలు



రాయపోల్మార్చి 18. ప్రజా జ్యోతి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం నేపథ్యంలో విద్యార్థులు వారి యొక్క హాల్ టికెట్ నెంబర్ చూసుకుంటూ, రూముల సంఖ్య చూసుకోవడం జరిగింది. పదో తరగతి పరీక్షలహరాయపోల్ మండల పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అని మండల విద్యాశాఖ అధికారి నరసమ్మ తెలిపారు. సోమవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. రాయపోల్ మండలంలోని రాయపోల్ పరీక్ష కేంద్రంలో 217 మంది విద్యార్థులు, బేగంపేట పరీక్ష కేంద్రంలో 188 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం, పోలీస్, ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష సమయం ఉదయం 9: 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పదో తరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలియజేశారు.

## ముదిరాజులకే రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

– మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్



హుస్నాబాద్, మార్చి 18 (ప్రజా జ్యోతి): ముదిరాజులకే రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని హుస్నాబాద్ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 37 కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించడాన్ని స్వాగతిస్తూనే ముదిరాజులకు అన్యాయం చేస్తూ గంగ పుత్రుడు అయినటువంటి మెట్టు సాయికుమార్ కు చైర్మన్ పదవి ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన జాతీ అంటే ముదిరాజులే అని తెలిపారు. రాష్ట్రంలో ముదిరాజు జాతికి సంబంధించిన మత్స్యకార సొసైటీలు దాదాపు 6000 పైచిలుకు ఉన్నాయని అలాంటి ముదిరాజులను కాదని కేవలం 10 శాతం కూడా లేని గంగపుత్రుడు అయిన సాయికుమార్ కు ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పదవి ఎలా ఇస్తారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు.

## పల్లెల్లో ఆటలేవి నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

– పిచ్చి మొక్కలతో దర్శనం – పట్టించుకోని అధికారులు
– మూలకు నలుగుతున్న క్రీడా వస్తువులు






జగదేవపూర్, మార్చి 18(ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు అలంకార ప్రాయంగా మారాయి. యువకులు ఆడుకునేందుకు ఆట వస్తువులు కార్యాలయాల్లోనే మూలుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి గ్రామంలో రూ. 2.20 లక్షల వ్యయంతో ప్రభుత్వ స్థలాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో 499 గ్రామ పంచాయతీలో క్రీడా ప్రాంగణాలు నిర్మించారు. ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయగా, మరికొన్ని చోట్ల ఊరికి దూరంగా ఏర్పాటు చేశారు. క్రీడ ప్రాంగణాల్లో సరైన వసతులు లేకపోవడంతో క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. జగదేవపూర్ మండలంలో 29 గ్రామాల్లో ఒకటి రెండు తప్ప మిగతా చోట్ల క్రీడా ప్రాంగణాలు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. కొత్తపేట, ఇటిక్యాల, ధర్మారం, చిన్నకిష్టాపూర్, మునిగడప, తిగుల్ నర్సాపూర్, గొల్లపల్లి, దౌలాపూర్, లింగారెడ్డి పల్లి, వట్టిపల్లి, తిమ్మాపూర్, జగదేవపూర్, తిగుల్ తదితర గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి.

**నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు**

క్రీడా ప్రాంగణాల్లో పూర్తి స్థాయిలో వసతులు కల్పించి ప్రోత్సాహించాల్సి ఉండగా అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కబడ్డీ, వాలీబాల్ కోర్టులతో పాటు లాంగ్ జంప్, వ్యాయామం చేసేందుకు ఒకటి, రెండు వరుసల లైన్లు ఏర్పాటు చేశారు. స్థల సమస్య ఉన్న పంచాయతీల్లో ప్రత్యామ్నాయ పద్ధతులలో క్రీడా మైదానాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. క్రీడా మైదానాలు వినియోగంలోకి రాకముందే ప్రభుత్వం క్రీడా పరికరాలను అన్ని పంచాయతీలకు సరఫరా చేయగా, కొన్ని పంచాయతీలు సామాగ్రిని స్థానికంగా ఉన్న యువకులకు అందజేశారు.

**– బోర్డులకే పరిమితం**

కొన్ని గ్రామాల్లో పిచ్చి మొక్కల మధ్య పాఠశాల, పంచాయతీ ఆవరణల్లో బోర్డులు పెట్టి వదిలేశారు. ముందుగా ప్రాంగణం చుట్టూ మొక్కలు నాటి కలుపు తీయాల్సి ఉంటుంది. అదే విధంగా బయో ఫెన్సింగ్ చేయాలి. చాలా చోట్ల ఇలాంటి చర్యలు చేపట్టిన చర్యలు కనిపించడం లేదు. మౌలిక వసతుల ఏర్పాటు చేసి స్థానిక యువకులను ఆడుకునేందుకు ప్రోత్సహించాల్సి ఉండగా అలా జరగడం లేదు. అధికారులు స్పందించి క్రీడ ప్రాంగణాలు వినియోగంలోకి తీసుక వచ్చేలా చర్యలు తీసుకోవాలని క్రీడ కారులు, క్రీడా అభిమానులు కోరుతున్నారు.

## నందిగామ మండల కేంద్రంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీని ఎన్నిక

– అధ్యక్షులుగా తుప్పుడు శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా పూర్ణం శ్రీకాంత్



నందిగామ, మార్చి 18 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీని అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా తుప్పుడు శ్రీకాంత్, ఉ పాధ్యక్షులుగా పూర్ణం శ్రీకాంత్, జర్నల్ సెక్రెటరీగా చెన్నగళ్ళ సందీప్, కోశాధికారులుగా శివగల్లా మధు, కొరని కిరణ్ కుమార్, ఆర్గనైజర్ సెక్రెటరీగా శివగల రాజు, జెయింట్ సెక్రెటరీలుగా, ఎర్రగారి కృష్ణ, బొంగుపల్లి, రమేష్, తినేటి ఆనంద్, కమిటీ మెంబర్లుగా గణేష్, కరుణాకర్, సంపత్, బాబు, లను ఏకగ్రీవంగా అంబేద్కర్ ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షతన ఎన్నుకోబడిన తుప్పుడు శ్రీకాంత్ మాట్లాడుతూ: నాపై నమ్మకంతో ఉత్సవ కమిటీ బాధ్యతను అప్పజెప్పిన అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులకు మరియు అంబేద్కర్ కమిటీ సభ్యులకు గ్రామ బహుజన నాయకులకు పేరుపేరునా కృతజ్ఞుడికి కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి బాధ్యతను రేపు జరగబోయే మహాత్ముడి ఉ త్సవాలను జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుటకు మా తోటి కమిటీ సభ్యులతో సలహా సూచనల మేరకు తప్పకుండా ఘనంగా నిర్వహించి తీరుతామని ప్రతి ఒక్కరూ మాకు సహకరించవలసిందిగా కోరుతున్నామని అలాగే అన్నివేళలా అన్ని రకాలుగా నా యొక్క బాధ్యతను నిర్వర్తించి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు దార లింగయ్య కొమ్ము వెంకటయ్య చెన్నగల్ల జంగయ్య దార సురేష్ తుప్పుడు నరసింహా తు ప్పుడుఎర్రగారి స్వామి కృష్ణ శివగల్లా జంగయ్య శివగల సుమన్ ఏ కుల రవికుమార్ ఎర్రగారి రమేష్ బొమ్మగల నరసింహా అశోక్ కుమార్ బద్దం తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజం మల్లారెడ్డి నైజం

- రేవంత్ రెడ్డి సహకారంతో భూతిమింగళం అయిన మల్లారెడ్డిని పాతిపెడ్తాం
- పురుగుల అన్నం పెట్టి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నడు
- లక్షల రూపాయల ఫీజుల వేధింపులతో విద్యార్థుల ఆత్మఘోషణను తింటున్నడు
- వైద్యం, విద్య కోసం మైనంపల్లి కుటుంభం అండగా ఉంటుంది
- విద్యార్థుల సమస్యలపై ఎక్కడికైనా వెళ్ళడానికి సిద్ధం
- రౌడియిజం మల్లారెడ్డి నైజం సేవాదృక్పథం మైనంపల్లి వంశం
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా మైనంపల్లి రోహిత్ ఫైర్



**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** అన్యాయంగా డిటైన్ చేశారని మల్లారెడ్డి కాలేజీ విద్యార్థులు హైదరాబాద్ కుత్బుల్లాపూర్ మల్లారెడ్డి అగ్రికల్చర్ వర్సిటీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, చదువు విషయంలో కనీస నిబంధనలు పాటించకుండా, అశ్రద్ధ వహిస్తున్నారని వాపోయారు. ఫీజుల విషయంలో ఉన్న శ్రద్ధ, విద్యార్థుల చదువు విషయంలో లేదని యూనివర్సిటీ ముందు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అగ్రికల్చర్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులను సుమారు 50 మందిని డీటైన్ చేశారని, పరీక్ష విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత కొద్ది రోజులుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని చెప్పినా అధికారులు స్పందన లేకుండా వ్యవహరిస్తున్నారని ధర్నాకు దిగారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. విద్యార్థుల ఆందోళనకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, సీనియర్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు సంఘటన స్థలానికి చేరుకోని విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సోమవారం సాయంత్రం దూలపల్లి లోని నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో భూ తిమింగళం గా పేరుగఢించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి ని భూ స్థాపితం చేస్తామని ఆయన హెచ్చరించారు. పురుగుల అన్నం పెట్టి విద్యార్థుల ప్రాణాలతో చెలగాడమాడుతున్న మల్లారెడ్డి యాజమాన్యంపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. లక్షల రూపాయలు ఫీజులు అధికంగా దోచుకోవడమే కాకుండా బౌన్సర్ లను నియమించి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులను గెంటివేయడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రెస్ మీట్ లలో తోడలు కొట్టిన మల్లారెడ్డి రౌడి అని నిరూపించుకున్నట్లే కదా అని ఆయన అన్నారు. రౌడియిజం కు చిరునామగా మల్లారెడ్డి ప్రసిద్ధికెక్కారని ఆయన ఎద్దేవ చేశారు. సేవా దృక్పథం కల్గిన కుటుంభం మైనంపల్లి వంశానిది అని ఆయన తెలిపారు. విద్యా, వైద్యం కోసం మైనంపల్లి కుటుంభం అండగా ఉంటుంది. విద్యా, వైద్యం కోసం మైనంపల్లి కుటుంభం ఎల్లకాలం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నిరంతరంగా అందుబాటులో ఉండి సేవలందిస్తామని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఆయా యూనివర్సిటీలు, కళాశాలలు అందించేందుకు ఎక్కడివరకైనా పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన పదోవ తరగతి తెలుగు పరీక్ష



**సిర్గాపూర్ మార్చ్ 18(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్, కడ్పల్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం పదోవ తరగతి పరీక్షా కేంద్రంలో తెలుగు పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులను సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేసి లోనికి అనుమతించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిశాయి. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండా పోలీసులు ప్రతిష్టంగా విధులు నిర్వహించారు. పరీక్షలు ముగిసేవరకు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

# బాలానగర్ పోలీసులు విస్తృత తనిఖీలు

**బాలానగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ నవీన్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత వివిధ ఏరియాలో తనిఖీలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ నవీన్ మాట్లాడుతూ ఈ తనిఖీలు ఎవరిని ఇబ్బంది పెట్టడానికి కాదు. ఒకవేళ 50 వేల పైన నగదు ఉంటే డబ్బు కానీ, ఆ నగలను కానీ జప్తు చేయాల్సి ఉంటుంది. తర్వాత సరైన పత్రాలు చూపించి అది తీసుకు వెళ్లాల్సి ఉంటుందని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా తనిఖీలో ప్రతిరోజు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ తనికెల్లో బాలనగర్ పోలీసులుపాల్గొన్నారు.



# రజక సంఘం సమన్వయ కమిటీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా చిట్యాల శ్వేత



**పాలకుర్తి, మార్చి 18(ప్రజాజ్యోతి):-** తెలంగాణ రజక సంఘం సమన్వయ కమిటీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిట్యాల ఐలమ్మ కుటుంబానికి చెందిన చిట్యాల శ్వేతను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ బస్వరాజు శంకర్ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి చెందవలసిన సంక్షేమ పథకాలను పోరాడి సాధించుకుంటామని అన్నారు. సమస్యల సాధన కోసం రజకులందరిని ఐక్యం చేస్తామని తెలిపారు. నా నియామకనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.

# చట్టసభల్లో బిసి వాటా సాధించే వరకు పోరాడుతాం

- సాయిని నరేందర్ ఓబీసీ జాక్ చైర్మన్
- పాపన్న కోట నుండి లాల్కోట ఢిల్లీ కోటను ఢీకొంటాం
- బత్తుల సిద్దేశ్వర్ హిందు బిసి మహాసభ వ్యస్తపకులు
- దేశ జనాభాలో 65 శాతం ఉన్న బీసీలను విస్మరిస్తే కేంద్ర ప్రభుత్వాలను మట్టు పెడతాం
- తెలంగాణ బిసి సంక్షేమ సంఘము - అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్
- పాలకుర్తిలో ఘనంగా స్వాగతం పలికిన బీసీ నాయకులు



**పాలకుర్తి, మార్చి 18(ప్రజాజ్యోతి):-** చట్టసభలలో బీసీలకు వాటా కల్పించాలని లక్ష్యంతో తెలంగాణలో ఉన్న అన్ని బీసీ కుల సంఘాలతో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో చట్టసభల్లో బీసీలకు వాటా కల్పించే వరకు తమ పోరాటం ఆగదని ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. సోమవారం పాలకుర్తి కి చేరుకున్న పాదయాత్రకు మండలంలోని బహుజన, బిసి సంఘాల నేతలు స్వాగతం పలికి పలికారు. ముందుగా చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం జరిగిన సభకు కమ్మగాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సాయిని నరేందర్ మాట్లాడుతూ ఉత్పత్తిలో సగానికి ఎక్కువ భాగంలో బీసీలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ఆర్థిక ,హార్థిక భాగస్వామ్యం అందిస్తున్నప్పటికీ పరిపాలన వ్యవస్థలో చట్టసభలలో బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో ఇన్నేళ్లలో పాలకులంతా విఫలమయ్యారని దుయ్యబట్టారు . కాకా ఖలేల్కర్ కమిషన్, మండల్ కమిషన్ లను తుంగలో తొక్కిన పాలకులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించుకోవడంలో చిత్తశుద్ధితో పనిచేశారని, తద్వారా నూటికి 65 శాతం పైగా ఉన్న బీసీలకు అపారమైన నష్టం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. బీసీ జనాభాను అన్ని పార్టీలు ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకుంటున్నాయి తప్ప బీసీలను రాజులుగా పాలకులుగా గుర్తించడంలో అగ్రవర్ణ రాజకీయ పార్టీల నాయకులు అన్ని ఆచరణలో బీసీ వ్యతిరేకమైనవే అని ఆయన విమర్శించారు. చట్ట చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు పండుగ సాయన్న మొదలుకొని చాకలి ఐలమ్మ షేక్ బంద్ కి సర్దార్ సర్వాయి పాపన్న దొడ్డి కొమరయ్య లాంటి అనేకమంది అమరుల స్ఫూర్తితో చట్టసభల్లో వాటా సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హిందూ బీసీ మహాసభ వ్యవస్థాపకులు బత్తుల సిద్దేశ్వర మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకు జెండాలు మోసి ఏ జెండాలు తయారు చేసిన మనం ఇకనైనా మేల్కొని మన రాజ్యం కోసం పాటుపడాల్సిన అవసరం ఆసన్నమైందని బీసీ సమాజానికి పిలుపునిచ్చారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఇప్పటికైనా బీసీ సమాజం అగ్రవర్ణ రాజకీయ పార్టీల జెండాలను వదిలేసి మహోద్ధృతంగా సాగుతున్న చట్టసభల్లో బీసీ వాటా ఉద్యమంలో భాగస్వాములు కావాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ వాటా కల్పించినప్పుడే మహిళల హక్కులు కూడా కొనసాగుతాయని మహిళలు ఆత్మగౌరవంతో బ్రతికే రోజులు వస్తాయని పటేల్ వనజ అన్నారు. చపర్తి కుమార్.అరుణ,వనజ,లతో పాటు ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీలు భూమా రంగయ్య, కమ్మగాని పరమేశ్వర్, మూల వెంకటేశ్వర్లు, గుమ్మడి రాజుల సాంబయ్య, కొనకటి కళింగ రాజు ,పులి గణేష్, సంఘి వెంకన్న, ఏదునూరి మదర్ ,పోలాస సోమన్న, తదితరులు పాదయాత్రకు స్వాగతం పలికి సంఘీభావాన్ని ప్రకటించారు.

### లిక్కర్ స్కామ్‌లో కవితే

# కీలక సూత్రధారి

మేయిన్ పేజీ తరువాయి..

చేసింది. ఈ కేసులో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్టు పేర్కొంది. ఢిల్లీ, హైదరాబాద్ ,చెన్నై, ముంబైతో పాటు పలు ప్రాంతాలో సోదాలు నిర్వహించామని వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటివరకు 15 మందిని అరెస్ట్ చేశామని, మొత్తం రూ.128.79 కోట్లు సీజ్ చేశామని వెల్లడించింది. మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, విజయ్ నాయ-ర్‌తో పాటు పలువురు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారని వివరించింది. ఈ నెల 23 వరకు కవితకు న్యాయస్థానం రిమాండ్ విధించిందని ఈడీ పేర్కొంది. కవిత ఇంట్లో ఈ నెల 15న సోదాలు నిర్వహించామని, ఆ సమయంలో కవిత బంధువులు ఆటంకం కలిగించాని ప్రకటనలో తెలిపింది. ఆప్ లీడర్లతో కలిసి కవిత అక్రమాలకు పాల్పడినట్లు తేలిందని ఈడీ ప్రకటించింది. రూ.100 కోట్ల మొత్తాన్ని ఆప్ నాయకులకు చేర్చడంలో కవిత కీలక పాత్ర పోషించారని వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలులో ఆప్ అగ్రనేతలైన అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలతో కలిసి ఎంఎల్సీ కవిత కుట్ర పన్నినట్టు దర్యాప్తులో వెల్లడైందని వివరించింది. అనుమతుల కోసం ఆప్ నేతలకు ఆమె రూ.100 కోట్లు చేరవేశారు. అవినీతి, కుట్రల ద్వారా చిన్న వ్యాపారుల నుంచి డబ్బుని సేకరించి ఆప్ నేతలకు చేరవేశారని అని ఈడీ వివరించింది. ఈ కేసులో ఇప్పటివరకు 1 ప్రాసిక్యూషన్ ఫిర్యాదు, 5 అనుబంధ ఫిర్యాదులను దాఖలు చేశామని ఈడీ వివరించింది. 24 జనవరి 2023 నుంచి 3 జులై 2023 మధ్యకాలంలో రూ.128.79 కోట్లను తాత్కాలికంగా అటాచ్ చేశామని వెల్లడించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగుతోందని ఈడీ వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మార్చి 15న కవిత ఇంట్లో ఈడీ, ఐటీ అధికారులు సోదాలు చేసి, కవితను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈడీ అధికారులు ఏడు రోజుల రిమాండ్ లో ఉన్న కవితను విచారణ చేస్తున్నారు. కవిత నివాసంలో రైడ్ జరుగుతున్న సమయంలో ఆమె బంధువులు, సన్నిహితులు ఆటకం కలిగించారని ఈడీ అధికారులు అన్నారు. కవిత ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులతో కలిసి లిక్కర్ పాలసీ అమలు, రూపకల్పనలో అవినీతికి పాల్పడ్డారని వివరించారు.

# తెలంగాణ వికాసంకోసం బిజెపికి ఓటేయండి

మేయిన్ పేజీ తరువాయి..

ఐక్యత లేదన్నారు. కూటమిలో పార్టీలన్ని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారన్నారు. ముంబయిలో జరిగిన రాహుల్ గాంధీ న్యాయ జోడో యాత్రను ప్రస్తావిస్తూ.. విపక్షాల అనైక్యత ఆసభలో కనిపించిందని అన్నారు. రాహుల్‌గాంధీ శక్తిపై తమ పోరాటం అన్నారని.. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తేలిపోతుందన్నారు. శక్తిని నాశనం చేయాలని విపక్ష కూటమి భావిస్తోందన్నారు. తెలంగాణ కలలను కాంగ్రెస్ నాశనం చేసిందన్నారు. కవిత అరెస్ట్‌పై మోదీ మొదటిసారి స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, అలాగే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ప్రధాని తన ప్రసంగంలో మహిళలపై ప్రసంశలు కురిపించారు. ఉమెన్ పవర్ చాలా శక్తివంత మైనదన్నారు. మహిళలంతా తమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ప్రభుత్వం హేళన చేస్తోందని. మహిళలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని విమర్శించారు.

తెలంగాణను బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని ప్రధాని మోదీ విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పని చేస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాలేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ విచారణ చేయించడం లేదన్నారు. బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ కవర్ చేయాలని చూస్తోందని, తాము మాత్రం అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని మోదీ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పని తనను తిట్టడమేనని ప్రధాని మోదీ విమర్శించారు. రోజంతా మోదీని తిట్టడానికి వాళ్ల సమయం కేటాయిస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ గ్యారంటీ ఉందన్నారు. కుటుంబ పార్టీలను ప్రజలు దూరంగా పెట్టాలన్నారు. దేశాన్ని దోచుకోవడమే కుటుంబ పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. తెలంగాణలో బిజెపికి మద్దతు పెరుగుతోందని కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు తగ్గుతుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయని, బిజెపికి 400పైగా సీట్లు రావడం ఖాయమని, బిజెపికి ఓటు వేయాలని తెలుగులో ప్రధాని మోడీ చెప్పారు. తెలంగాణలో బిజెపిని ఎంతగా గెలిపిస్తారో అంతగా తాను బలోపేతం అవుతానని, తెలంగాణలో బిజెపికి అధికారమిస్తే మరింతగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు తీసుకొచ్చామని, తెలంగాణలో లక్ష కోట్ల విలువైన ధాన్యం కొన్నామని పేర్కొన్నారు. గత మూడు రోజుల్లో తాను తెలంగాణకు రావడం ఇది రెండోసారి అని, తెలంగాణ కోసం రూ. వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, తెలంగాణలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇటీవల శ్రీకారం చుట్టామన్నారు. తెలంగాణ నలుమూలల నుంచి బిజెపికి మద్దతు పెరుగుతోందన్నారు. మాల్కాజ్‌గిరిలో బిజెపి ర్యాలీలో ప్రజలు భారీగా పాల్గొని మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. శక్తి రూపంలో మహిళలు తనని ఆశీర్వదించేందుకు వచ్చారని,

ఇది తన భాగ్యమని, శక్తిస్వరూపులైన ప్రతి మాత, సోదరి, కుమార్తెల కోసం పూజారిగా ఉన్నానని, శక్తిస్వరూపులైన మహిళల రక్షణ కోసం తాను ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నానని మోడీ స్పష్టం చేశారు. తాను భారతమాత పూజారిని అని పేర్కొన్నారు.ఆంగ్లేయులు, రజాకార్లతో పోరాడిన నేల ఇది అని ప్రశంసించారు. కాంగ్రెస్ తెలంగాణ ఆశలను నాశనం చేసిందని, తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ దోచుకొని ద్రోహం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణను తమ ఎటిఎంలాగా మార్చుకుందని, తెలంగాణ డబ్బు ఇప్పుడు ఢిల్లీ చేరుతోందని దుయ్యబట్టారు. ఒక దోపిడీదారు? మరో దోపిడీదారుపై పోరాటం చేయలేదని ప్రజలకు తెలుసునన్నారు. బిఆర్ఎస్ దోపిడీపై కాంగ్రెస్ మౌనం వహిస్తోందని దుయ్యబట్టారు. కాళేశ్వరం దోపిడీని కాంగ్రెస్ ప్రశ్నించడం మానేసి, బిఆర్ఎస్‌ను కాంగ్రెస్ కాపాడుతోందని మోడీ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకున్న వారిని తాము విడిచిపెట్టేది లేదు అని, కుటుంబ పార్టీలు దేశాన్ని దోచుకునేందుకు రాజకీయాలు చేస్తున్నాయని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏ దోపిడీని పరిశీలించినా దాని వెనుక కుటుంబ పార్టీలే ఉన్నాయని, 2 జి స్పెక్ట్రమ్ కేసులో డిఎంకె పేరు బయటకు వచ్చిందని, అది కుటుంబ పార్టీ అని, నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పేరు బయటకు వచ్చిందని, అది కుటుంబ పార్టీ అని, ఇప్పుడు ఆ జాబితాలో కుటుంబ పార్టీ బిఆర్ఎస్ చేరిందని ధ్వజమెత్తారు. కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్ కాళేశ్వరంలో అవినీతి చేసిందని, ఢిల్లీ మద్యం విషయంలోనూ బిఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆయన చురకలంటించారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుందని ప్రధాని మోదీ మండిపడ్డారు. తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సీనియర్ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఇతర కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలో బీజేపీకి మద్దతు పెరిగిందన్న మోదీ.. మే 13న తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. 'దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం. భారత్ అభివృద్ధి చెందితేనే తెలంగాణలోనూ అభివృద్ధి జరుగుతుంది. బీఆర్ఎస్ పై ప్రజలకు ఉన్న ఆగ్రహం గత అసెంబ్లీ ఎన్నికల్లో బయటపడింది. తెలంగాణ అభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మాకు అధికారం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యం.' అని మోదీ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ పని అయిపోతుందని మోదీ అన్నారు.

## వరంగల్ వాసి అనిల్ బోయినపల్లికి అరుదైన గౌరవం

### 2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక

వరంగల్,మార్చి18: తెలంగాణకు చెందిన వరంగల్‌వాసికి అమెరికాలో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. యూఎస్‌లోని వర్జీనియాలో ఉంటున్న బోయినపల్లి అనిల్ ఇండియన్ అమెరికన్ విభాగంలో 2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. యూఎస్ స్మాల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్‌బీఏ) నేషనల్ స్మాల్ బిజినెస్ వీక్ (ఎన్ఎస్‌బీడబ్ల్యూ) అవార్డు-2024 గ్రహీతలను ఇటీవల ప్రకటించింది.

దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి పాటుపడిన ప్రముఖ వ్యాపారవేత్తలకు ఈ స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ఇస్తారు. ఇందులో భాగంగా 'స్కై సొల్యూషన్స్' సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈవోగా ఉన్న అనిల్ వర్జీనియా రాష్ట్రం నుంచి ఈ అవార్డు గెలుచుకున్నారు. వర్జీనియాకు చెందిన హెర్న్‌డాన్ కంపెనీతో కలిసి 2008లో స్కై సొల్యూషన్స్ సంస్థను ఆయన ఏర్పాటుచేశారు. ఇది వ్యాపార సంబంధమైన అంశాల్లో సాంకేతిక పరిష్కారాలను అందిస్తోంది. వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ నుంచి అనిల్ కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. అనిల్ కొంతకాలం సీఎన్ఎస్ఐ సంస్థలో ఆర్కిటెక్ట్‌గా హెల్త్‌కేర్ పరిశ్రమలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విధులు నిర్వర్తించారు. ఫెన్నీ మే, హారిస్ కార్పొరేషన్‌లో కూడా ఆయన పనిచేశారు. ఎన్ఎస్‌బీడబ్ల్యూ అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 28, 29 తేదీల్లో వాషింగ్టన్ డీసీలోని వాల్డోర్ఫ్ ఆస్టోరియా హోటల్‌లో జరగనుంది. ఎస్‌బీఏ అడ్మినిస్ట్రేటర్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ క్యాబినెట్‌లో సభ్యుడైన ఇసాబెల్ కాసిల్లాస్ గుల్మాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అవార్డులను అందించనున్నారు. తనకు దక్కిన ఈ అవార్డుకు సంబంధించి అనిల్ స్పందిస్తూ భారత్‌లోని ఓ మారుమూల గ్రామం నుంచి వచ్చిన తనకు ఈ అవార్డు లభించడం ఆనందంగా ఉందన్నారు. అమెరికా వంటి దేశంలో ఇలాంటి ఘనత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈక్యామ్స్, ఈ-ఎంఐపీపీ, ఈ-ఎఫ్ఆర్ఎం, బ్లూబటన్ వంటి సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులకు అనిల్ ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిసింది.

# బిఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మేయిన్ పేజీ తరువాయి..

నివాళులర్పించారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. . తన రాజకీయ భవితవ్యంపై వందలాది మంది అభిమానులు, శ్రేయోభిలాషులతో మేధోమధనం జరిపిన తర్వాత.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఏ నిర్ణయం తీసుకున్నా తన వెంటే నడుస్తానని మాట ఇచ్చిన అందరికీ ధన్యవాదాలని తెలిపారు. తెలంగాణ విశాల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని, దేశంలో లౌకికత్వం, రాజ్యాంగ రక్షణ, బహుజనుల అభ్యున్నతి కోసం ఇవాళ కేసీఆర్ సమక్షంలో ఆ పార్టీలో చేరానన్నారు. ప్రజల కలలను నిజం చేసే దిశగా పయనిస్తున్నట్లు ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణలో ఎంపీ ఎలక్షన్లు సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణకు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి పీఠాన్ని అందించిన కారు జోరుకు గతేడాది జరిగిన ఎన్నికల్లో హస్తం బ్రేకులు వేసింది. అప్పటి నుంచి బీఆర్ఎస్ పరిస్థితి మరింత కష్టతరంగా మారింది. సీనియర్ నేతలు పార్టీ మారడం, పార్టీ మారతారన్న ఊహాగానాల మధ్య నేడు కీలక ఘట్టం నెలకొంది. బీఎస్పీకి రాజీనామాచేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేసీఅర్ సమక్షంలో బీఆర్ఎస్ లోకి చేరారు. పరిస్థితులకు అనుగుణంగా కొత్త దారిని వెతుక్కోవాల్సి వచ్చిందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున నాగర్ కర్నూల్ నుంచి ప్రవీణ్ పోటీ చేయనున్నారు. తెలంగాణలో తన నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా బీఎస్పీ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందేనని ఇదే తాను నమ్మిన ధర్మం అని అన్నారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన పార్టీ అధ్యక్షురాలు మాయావతికి ధన్యవాదాలు తెలిపారు. బహుజనుల అభివృద్ధి కృషి చేస్తానని స్పష్టం చేశారు. గేట్లు తెరిస్తే వచ్చే గొర్రెల మందలో తాను ఒకరిని కాలేనని చెబుతూ సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఘాటు సమాధానం ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఒక వైపు పొగుడుతూనే మరో వైపు బెదిరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి తనను సుతిమెత్తగా పొగుడుతూనే అదేస్థాయిలో వార్నింగ్ ఇస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ పదవికి ఆహ్వానం పలికినట్లు, తాను ఆ పదవిని తిరస్కరించినట్లు చెబుతున్నారు. ఆ మాట వాస్తవమే. ప్రజాక్షేత్రంలోనే ఉండాలనుకున్నాను. కాబట్టి రేవంత్ ఆఫర్‌ను తిరస్కరించాను. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్‌లోకి వెళ్తే తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలంటూ మరోవైపు బెదిరిస్తున్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లేదా.. ఏ వేదిక మీద పని చేయాలి. ఎక్కడ పని చేయాలనే స్వేచ్ఛ తెలంగాణ ప్రజలకు లేదా.. అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. గేట్లు తెరిస్తే చాలా మంది పిరికిపందలు, స్వార్థపరులు, అసమర్థులు వస్తున్నారు. గొర్రెల మందలాగా వస్తున్నారు. ఆ గొర్రెల మందలో ప్రవీణ్ కుమార్ ఒకరు కాలేరు. ప్రవీణ్ నిజమైన, నిఖార్సుగా, నిజాయితీగా పని చేసే వ్యక్తి. ఆ గొర్రెల మందలో ప్రవీణ్ కుమార్ ఒకడు కాలేదని రేవంత్ రెడ్డి అక్కసుతో మాట్లాడుతున్నారని ఆర్ఎస్పీ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బెదిరించడం మానుకోవాలని అన్నారు. ఎంత ప్యాకేజీ తీసుకున్నావు అని సోషల్ మీడియాలో అంటున్నారు. ప్యాకేజీలకు ఆశపడితే అధికార పార్టలోనే చేరేవాడిని. ఒక యజ్ఞం కోసం బీఆర్ఎస్‌లో చేరాను. తెలంగాణ అభివృద్ధి కోసం వచ్చాను. తన ఆస్తులను రక్షించుకోవడానికి భయంతో పారిపోయిన పిరికిపందను కాను. ఉద్యోగాన్ని వదులకోని రాజకీయ రంగంలోకి వచ్చాను. కేసీఆర్ ఇచ్చిన అవకాశంతో పదేండ్లలో పది లక్షల మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాను. పైసలు అవసరం లేదు.. ప్రజా సేవ కోసమే వచ్చాను. రేవంత్ రెడ్డి దయచేసి బెదిరించడం మానుకోవాలి. తన లోపల కూడా నడిగడ్డ గాలే ఉంది. వార్నింగ్‌లు ఇచ్చి హోదాను తగ్గించుకోకండి అని రేవంత్‌కు ఆర్ఎస్పీ సూచించారు.